# ఘనంగా గురుపూజోత్సవం


ముత్తుకూరు : మండల స్థాయి ఉపాధ్యాయులకు సత్కారం


పొదలకూరు : చిన్నికృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు


బుచ్చిరెడ్డిపాళెం : డీఎల్ఎన్ఆర్ పాఠశాలలో ఉపాధ్యాయునికి సత్కారం

**పొదలకూరు** : మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురుపూజోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి సమీపంలోని లింగంపల్లి ఎస్సీ–1 ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం ఎస్కే సుభాన్ ఆధ్వర్యంలో, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కె.విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక విజేత స్కూల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. కరస్పాండెంట్ జి.కామాక్షి పాల్గొన్నారు.

➡ **ముత్తుకూరు** : స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఎంపీపీ సుగుణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంఈఓలు మధుసూదన, హేమసుందరరావు పాల్గొన్నారు. ఈశ్వరమ్మ జెడ్పీ హైస్కూల్లో హెచ్ఎం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి అంజలి ఘటించారు.

➡ **మనుబోలు** : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ శేషాద్రివాసు ఆధ్వర్యంలో సన్మానించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీపీ వజ్రమ్మ, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ అనితమ్మ, పార్టీ నేత చిట్టమూరు అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

➡ **తోటపల్లిగూడూరు** : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ వేణుగోపాలరెడ్డి, ఎంపీడీఓ హేమలతలు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే సౌత్‌ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఏపీఎల్డీఏ చైర్మన్ విజయ్‌కుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులునాయుడు, సర్పంచ్ చెరుకూరు సరళకుమారి, హెచ్ఎం అహ్మద్‌బాషా పాల్గొన్నారు.

➡ **కొడవలూరు**: మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం హర్షణీయమని తహసీల్దార్, ఎంపీడీఓలు ఈ.రమాదేవి, పి.సుబ్రహ్మణ్యం కొనియాడారు. మండలంలో ఎంపిక చేసిన 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించారు. ఎంఈఓలు జి.వసంతకుమారి, ఎన్.అంకయ్య, ఎంపీపీ జ్యోతి, ఏఓ లక్ష్మి పాల్గొన్నారు. నార్తురాజుపాలెంలోని వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ గుణశేఖర్‌ను సన్మానించారు. ప్రిన్సిపల్‌లు వి.అనిల్‌కుమార్, సి.మధుసూదన్, ఎ.హజరత్తయ్య పాల్గొన్నారు.

➡ **బుచ్చిరెడ్డిపాళెం** : నగర పంచాయతీ పరిధిలోని డీఎల్ఎన్ఆర్ ఉన్నత పాఠశాల, దామరమడుగు ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులును సత్కరించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాసులు, హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

➡ **కోవూరు** : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురుపూజోత్సవాన్ని డీసీఎంఎస్ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి ప్రారంభించారు. మండలంలోని 18 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి, ఎంఈఓ రహీం, మండల ఉపాధ్యక్షుడు నర్సింహులురెడ్డి పాల్గొన్నారు.


మనుబోలు : సన్మానం అందుకున్న ఉపాధ్యాయులు


తోటపల్లిగూడూరు : సౌత్‌ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో..


కొడవలూరు మండల కేంద్రంలో..

## నేడు బద్దెవోలుకు కాకాణి రాక

**మనుబోలు** : మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బద్దెవోలు, పిడూరుపాళెం గ్రామాలకు బుధవారం వస్తారని వైఎస్సార్‌సీపీ నేత మల్లికార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. ఇళ్ల పట్టాల పంపిణీ, చెన్నకేశవాలయంలో కుంభాభిషేకం, కమ్యూనిటీ హాల్ శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని తెలియజేశారు.

## తొలగించిన ఓట్లపై పరిశీలన

**కోవూరు** : వివిధ కారణాలతో తొలగించిన ఓట్లపై అటవీ శాఖ అధికారి ఎండీ ఆసిఫా మంగళవారం కోవూరులో తనిఖీ చేశారు. ఆయా ఓట్లకు సంబంధించి కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఏ కారణంతో ఓట్లను తొలగించారో అడిగి తెలుసుకున్నారు.

## వైద్యురాలికి సన్మానం

**కోవూరు** : కోవూరు సీహెచ్‌సీలో వైద్యసేవలు అందిస్తూ పదోన్నతిపై వెళ్లిన డాక్టర్ బెట్టి బెనోలాను సహచర వైద్యులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. సూపరింటెండెంట్ విజేత, వైద్యులు ఉన్నారు.

# పారదర్శకంగా పథకాల అమలు

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

**కోవూరు(ఇందుకూరుపేట)**: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ఎంతో పారదర్శకంగా అందిస్తున్నారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కొత్త పింఛన్‌లను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందుకూరుపేట మండలానికి కొత్తగా 462 పింఛన్‌లు మంజూరైందన్నారు. తహసీల్దార్ సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీఎల్డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, సీనియర్ నేత కళ్యాణ్‌రెడ్డి, ఎంపీపీ శంకరయ్య పాల్గొన్నారు.


కొత్త పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్న